**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 03 ఫిబ్రవరి, 2023.**

## సిపిఎస్ విధానం రద్దుకై ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులకు ఖండన నిరసనగా పిడిఎఫ్ ఎం.ఎల్.సి.లు చేస్తున్న దీక్షలకు సిపిఐ(యం) సంపూర్ణ మద్ధతు

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావులు తీవ్రంగా ఖండించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు చేస్తున్న దీక్షలకు సిపిఐ(యం) తన సంపూర్ణ మద్ధతు నిస్తుందని ప్రకటించారు. అరెస్టయిన వారిని పోలీస్ స్టేషన్‌లో కలిసి సంఘీభావం ప్రకటించారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలని గత 18 సంవత్సరాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని స్పష్టంగా హామీనిచ్చింది. తీరా అధికారంలోకి వచ్చాక మడమ తిప్పి జిపిఎస్ అంటున్నది. జిపిఎస్ విధానం వలన ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.

ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ప్రశాంతంగా సంకల్ప దీక్షలు నిర్వహించకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం గర్హనీయమని వారు విమర్శించారు. దీనికి నిరసనగా పిడిఎఫ్ ఎం.ఎల్.సి.లు 36 గంటల నిరాహార దీక్షలకు కూర్చున్నారు. దీక్షలకు సిపిఐ(యం) తన మద్ధతును ప్రకటించింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలు, పిడిఎఫ్ ఎం.ఎల్.సి.లతో చర్చలు జరపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

J. Jayaram

**(జె.జయరాం)**
ఆఫీసు కార్యదర్శి